క్లుప్తంగా

నిదానంపాటి అమ్మవారికి ప్రత్యేక పూజలు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 63వ డివిజన్ రాజీవ్‌నగర్‌లోని వేంచేసి ఉన్న శ్రీ నిదానంపాటి అమ్మ మహాలక్ష్మమ్మ వారి 13వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు, గురుపూజ చేసిన అనంతరం ఐదు వేల మందికి అన్నదానం చేశారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు భోజనాలు వడ్డించారు. ఆలయ అర్చకుడు చలువాది శ్రీను, నాయకులు పసుపులేటి ఏసు, స్థానికులు పాల్గొన్నారు.

నృత్య పోటీలు ప్రారంభం



విజయవాడ కల్చరల్: శ్రీ నృత్యకళానిలయం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించే జాతీయ స్థాయి కూచిపూడి, జానపద నృత్యపోటీలు గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలోనూ కౌతా పూర్ణానందం కళావేదికమీద గురువారం ప్రారంభమయ్యాయి. అనేక ప్రాంతాల నుంచి చిన్నారులు సోలో విభాగంలో తమ ప్రదర్శనల ద్వారా ఆకట్టుకున్నారు. సబ్ జూనియర్, జూనియర్ విభాగంలో 225 చిన్నారులు పాల్గొన్నారు. పోటీల అనంతరం నిర్వాహకులు చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. నాట్యాచారిణి శైలశ్రీ, కార్యక్రమ సమన్వయకర్త ఎండీ అక్బర్ పాషా నిర్వహించారు. అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాతను అభినందిస్తున్న అడపా శేషు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒకరు రక్తదానం చేయడం వలన ముగ్గురి ప్రాణాల్ని కాపాడవచ్చని కాపు కార్పొరేషన్ చైర్మన్, 20వ డివిజన్ కార్పొరేటర్ అడపా శేషు అన్నారు. కృష్ణలంక, 20వ డివిజన్‌లోని నల్లగేటు డౌన్‌లో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్ అభిమాన సంఘం నాయకుడు లొల్లా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అడపా శేషు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నాలుగు రక్తదాన శిబిరాలు నిర్వహించామని, ఇది ఐదో రక్తదాన శిబిరమన్నారు. ఎం.కరుణాకర్, ఎం.నాగేశ్వరరావు, వాసా పల్లపురాజు, పచ్చిపులుసు ప్రసాద్, శేఖర్, సురేష్ వర్మ పాల్గొన్నారు.

904 మందికి వైద్య పరీక్షలు



రోగులకు మందులు అందజేస్తున్న పాస్టర్ రత్నకుమార్

ఆటోనగర్(విజయవాడతూర్పు): జవహర్ ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు మెస్సీయ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. 904 మందికి పైగా రోగులను పరీక్షించి.. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీనియర్ వైద్యులు బీపీ, సుగరు, దంత, రొమ్ముగడ్డలు... అవసరమైన గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెస్సీయ ఫెలోషిప్ చర్చి నిర్వాహకుడు సజ్జా రత్నకుమార్ మాట్లాడుతూ.. 2018 నుంచి ఏడాదికి రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. అనాథలకు దుస్తులు, ప్రతి నెలా జీవనభృతి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మందులను అందజేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సజ్జా జ్యోతి, పి.ప్రదీప్, పి.రవికిషోర్, ఎ.రవితేజ, రాజ్‌కుమార్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ

ఆటోనగర్(విజయవాడతూర్పు): విజయవాడ ఇండస్ట్రీయల్ ఎస్టేట్ మ్యాన్యు ఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 35 మంది పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున రూ.70 వేలు నగదును నిత్యాగ్ని హోత్రి, శ్రౌత భాస్కర స్మార్త విద్యానిధి గుంటూరు శ్రీరామచంద్రమూర్తి సోమయాజులు పంపిణీ చేశారు. అంతకు ముందు జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బీవీఎస్‌టీ సాయి, అసోసియేషన్ చైర్మన్ బాయన వెంకటరావు, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, కోశాధికారి జెఎస్ఆర్‌కే ప్రసాద్, త్రినాథ్ పాల్గొన్నారు.

వాడవాడలా గణతంత్ర వేడుకలు



మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ అనిత

లబ్బీపేట(విజయవాడతూర్పు): భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వాడవాడలా గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కస్తూరిభాయిపేటలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్ కుక్కల అనిత నివాళులర్పించారు. కడియాల వారి వీధిలోని డాక్టర్ వైఎస్సార్ జంక్షన్‌లో కార్పొరేటర్ అనిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొమ్ము చంటి, వెంట్రామిరెడ్డి మరియరాణి, కుక్కల రమేష్ పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌లో..

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): మాకినేని బసవపున్నయ్య మున్సిపల్ స్టేడియం ఆవరణలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజలు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. 59వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ కార్యాలయం, సింగ్‌నగర్ రైతుబజార్, ఎంకే బేగ్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానా ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. 64వ డివిజన్‌లోని కండ్రిక బీవీ సుబ్బారెడ్డి మున్సిపల్ హైస్కూల్‌లో కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. సింగ్‌నగర్ పైపుల రోడ్డులోని గాంధీజీ విగ్రహం వద్ద దాసరి కనకారావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఆజాద్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఏఎంసీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా విచ్చేసి జెండాను ఎగురవేశారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమలపూర్ణమ్మ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయాధికారి కె.రమాదేవి, సిబ్బంది డి.రమేష్ , జె.శంకర్, కుమార్, దుర్గాంబ పాల్గొన్నారు. ఏపీ కోఆపరేటివ్ బ్యాంక్ (ఆప్కాబ్) ప్రధాన కార్యాలయంలో ఆప్కాబ్ ఎండీ డాక్టర్ ఆర్ ఎస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంస్థ సీజీఎంలు ఎస్.రాజయ్య, ఆర్.సురేష్‌బాబు, జీఎంలు ఎస్.వెంకటరత్నం, కేవీ కృష్ణారావు, పీఎస్ మణి, సీనియర్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు. హనుమాన్‌పేట 195వ సచివాలయం, సీతన్నపేట నందక పరశురామయ్య స్కూల్ నందు గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ బాలి గోవింద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్కూల్ పిల్లలకు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, చెవిటి మూగ పిల్లలకు వినికిడి మిషన్స్, బాలుడికి వీల్ చైర్ అందజేశారు.



ఏకేటీపీఎం స్కూల్‌లో సెల్యూట్ చేస్తున్న కార్పొరేటర్ శర్వాణీమూర్తి

వీఎంసీలో వేడుకలు

పటమట(విజయవాడతూర్పు): భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, నగరపాలక సంస్థ జెండాను నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ముందుగా పలువురు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వీఎంసీలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 98 మంది సిబ్బంది, అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, ఫ్లోర్‌లీడర్ అరవ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు బోయి సత్యబాబు, బాపతి కోటిరెడ్డి, షేక్ రహమతున్నీసా, అదనపు కమిషనర్లు శ్యామల, సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ప్రభాకర్, సిటీ ప్లానర్ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధురానగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని అందిస్తున్నారని ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతమ్‌రెడ్డి అన్నారు. స్థానిక సత్యనారాయణపురం వైఎస్సార్ ట్రేడ్‌యూనియన్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు అవనిగడ్డ సునీత, కమ్మిలి రత్నకుమార్, బల్లం కిషోర్, లఖంరాజు సునీత, విశ్వనాథ రవి, సామంతపూడి చిన్నా, దుర్గారావు పాల్గొన్నారు. ముత్యాలంపాడు ప్రాంతీయ ప్రభుత్వ ముద్రణాలయంలో జాతీయ పతాకాన్ని ముద్రణాలయం ఆర్డర్‌సెక్షన్ అధికారి నాగవరపు శరత్‌చంద్ర ఆవిష్కరించారు. అసిస్టెంట్ కమాండెంట్ కె వీఎస్ గుప్తాతో కలిసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తొలుత పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఏఎస్ఐ నరసింహారావు, భానుప్రకాష్‌రెడ్డి, ప్రభుత్వ ముద్రణాలయం, ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు. అంబేడ్కర్ కాలనీ సీయోను ప్రార్థనా మందిరంలో ఏపీఎస్‌పీఎఫ్ డీఎస్‌పీ కేవీఎస్ గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవరెండ్ డాక్టర్ కనమాల ప్రసాద్‌ను అభినందించారు. అమరావతి అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఏడీసీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏడీసీ చీఫ్ ఇంజినీర్ జీవీ పళ్లంరాజు, పి.సత్యనారాయణ, జేవీ సుబ్బారెడ్డి, బి.ఆనంద్, శివసాగర్ పాల్గొన్నారు.

దుర్గాపురం సాంబమూర్తి రోడ్డులో డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన వేడుకలు జరిగాయి. సొసైటీ అధ్యక్షుడు వసంతకుమార్, కె.రాము, ఏడుకొండలు, వరప్రసాద్, రాము, నాని విల్సన్‌రాజు పాల్గొన్నారు. 30వ డివిజన్ రామకృష్ణాపురం, బుడమేరు మధ్యకట్ట, దేవీనగర్‌లలో కార్పొరేటర్ బి.జానారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు కె.మాధవి తదితరులు పాల్గొన్నారు. రాగం మస్తాన్‌రావు రోడ్డులో జాతీయ పతాకాన్ని మాజీ డెప్యూటీ మేయర్ సామంతపూడి నరసరాజు ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నగర మహిళ అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, డి.సాంబశివరావు పాల్గొన్నారు. మాచవరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.అజంతకుమార్ ఆవిష్కరించారు. అయోధ్యనగర్ ఆటోస్టాండ్‌లో ఒగ్గు గవాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాయకులు పోతిరెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

మధురానగర్(విజయవాడసెంట్రల్): అయోధ్యనగర్ లోటస్‌ల్యాండ్‌మార్క్‌లోని చేయూత మానసిక వికలాంగుల శిక్షణా సంస్థ కార్యాలయంలో వేడుకలు జరిగాయి. సంస్థ డైరెక్టర్ డాక్టర్ టి.కృష్ణకుమారి జెండా వందనం చేశారు. మాచవరం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యాన ఏలూరు రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పి.సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.మోహన, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. మధురానగర్ కేంద్రీయ విద్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ ఎం.రాజేశ్వరరావు జెండా వందనం చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

సత్యనారాయణపురంలో..

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): డివిజన్‌లోని పలు చోట్ల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ శర్వాణీమూర్తి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు. కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొల్లూరు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పీసీబీ సభ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఏపీపీసీబీ చీఫ్ ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ బి.శివప్రసాద్, జాయింట్ చీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ కె.శ్రీరామమూర్తి, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, రవీంద్రనాథ్, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఠాగూర్ గ్రంథాలయంలో...



విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న కార్పొరేటర్ గోవింద్



ఆప్కాబ్ కార్యాలయంలో..



సింగ్‌నగర్ రైతుబజార్‌లో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ షాహీనాసుల్తానా



వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న పూనూరు గౌతమ్‌రెడ్డి



మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు



ఏడీసీ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న వివేక్ యాదవ్



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ప్రవీణ్‌కుమార్



ప్రభుత్వ ముద్రణాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న శరత్‌చంద్ర



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ తిరుపతమ్మ

వైభవంగా సామూహిక అక్షరాభ్యాసాలు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): స్థానిక సత్యనారాయణపురంలోని శ్రీ కాశివిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు చిన్నారులతో పాల్గొన్నారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు హాజరై వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం వారికి పలక, పెన్సిల్, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ శర్వాణి మూర్తి, ఆలయ చైర్మన్ కొల్లూరు రామకృష్ణ, ఈఓ సీతారామయ్య, కమిటీ సభ్యులు, నాయకులు ఉప్పు రంగబాబు, కూనపల్లి ఫణి, మైలవరపు రామకృష్ణ, కమ్మిలి రత్నకుమార్, చమర్తి మూర్తి పాల్గొన్నారు.



చిన్నారులకు పలకలు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు



శ్రీభారతీ విద్యామందిర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): శ్రీ పంచమి, వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని లెనిన్ సెంటర్‌లోని శ్రీ షిర్డీ నాగసాయి బాబా-నాగమానసాదేవి మందిరంలో గురువారం నాగమానసాదేవిని సరస్వతీదేవిగా అలంకరించారు. అనంతరం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలిండియా సూపర్‌స్టార్ కృష్ణ-మహేష్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించి, పుస్తకాలు, పలకలు, స్టేషనరీ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పుస్తకాలు అందజేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాస్వామి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది. వైఎస్సార్ సీపీ 23వ డివిజన్ ఇన్‌చార్జి ఆత్మకూరి సుబ్బారావు, వడ్డీ వాసు, వెన్నం రత్నారావు, చల్లా సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక మానేపల్లి వారి వీధిలోని శ్రీభారతీ విద్యామందిర్ స్కూల్‌లో గురువారం వసంత పంచమి వేడుకలు జరిగాయి. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం చేపట్టారు. తొలుత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని చైతన్య చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ శేషిరెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీ భారతీ విద్యా మందిర్ కరస్పాండెంట్ ఒలవర్తి దుర్గాప్రసాద్ ఇంఛార్జి దాట్ల భాస్కరరాజు, ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు. శ్రీ విజ్ఞాన విహార పాఠశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ప్రవచకులు పసుమర్తి కామేశ్వరశర్మ ముఖ్య అతిథిగా పాల్గొని వసంత పంచమి విశిష్టతను వివరించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. స్కూల్ అధ్యక్షుడు బీవీఎస్‌టీ సాయి, సెక్రటరీ ముళ్లపూడి గోవిందరావు, ప్రిన్సిపాల్ షణత్ కృష్ణ పాల్గొని మాట్లాడారు. జెండావందనం చేశారు. స్కూల్ సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లక్ష పసుపు కొమ్ములతో నోము

మధురానగర్(విజయవాడసెంట్రల్): రామకృష్ణాపురం శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి దేవాలయంలో గురువారం వసంత పంచమి సందర్భంగా లక్ష పసుపు కొమ్ములతో నోము జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త అద్దంకి సత్యనారాయణప్రసాద్ పర్యవేక్షించారు.

రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



పటమట(విజయవాడతూర్పు): పటమట దర్శిపేటలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి లలితా పరమేశ్వరి అమ్మవార్ల దేవస్థానంలో 22వ కల్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు గురువారం 108 మంది మహిళలు కృష్ణాజలంతో గణపతి పూజ, రక్షబంధనం, పుణ్యవచనం నిర్వహించారు. అనంతరం కలశాలతో గ్రామోత్సవం చేపట్టారు. సాయంత్ర శాంతి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అవుల నారసయ్య, ప్రధాన కార్యాదర్శి పోతంశెట్టి నాగేశ్వరరావు, కోశాధికారి యమా శివన్నారాయణ, తాండవ రంగలక్ష్మీ, యర్రంశెట్టి వెంకట సుబ్బయ్య, ఆకుల వీరయ్య, కోఠారి భాస్కర్, జగన్ మండలనేని శ్రీను పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ వితరణ

భవానీపురం(విజయవాడపశ్చిమ): భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గొల్లపూడి పంచాయతీ పరిధిలోని ఎస్‌కేసీవీ చిల్డ్రన్స్ ట్రస్ట్‌లో అనాథ పిల్లలకు హెల్పింగ్ హ్యాండ్స్ బృందం పిల్లలకు భోజనం తయారు చేసేందుకు అవసరమైన వంట పాత్రలను వితరణ చేసింది. అదే విధంగా పిల్లలకు దుప్పట్లను అందజేసింది. రూ.13 వేలు విలువ చేసే సామగ్రిని బృందం సభ్యులు సురేష్, జి.కృష్ణ ప్రకాష్, పి.రాము, పీవీ ప్రసాద్, రూప్‌కుమార్, కో ఆర్డినేటర్ ఎల్ విజయ జానకిలు ట్రస్ట్ ప్రతినిధి జాన్ వెస్లీకి అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకుల సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు.

అక్కినేని నటజీవితం భావినటులకు ఆదర్శం



దేశభక్తి గీతాలను ఆలపిస్తున్న గాయకులు

విజయవాడ కల్చరల్: అక్కినేని నాగేశ్వరరావు నటజీవితం భావి నటులకు ఆదర్శమని విశ్రాంత పోలీస్ అధికారి కె.డేవిడ్ రాజు అన్నారు. తెలుగు కళావాహిని, పోలవరపు కోటేశ్వరరావు సాహితీపీఠం, శ్రీ కళాభారతి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతాపూర్ణానందం కళావేదికమీద గురువారం సినీ నటుడు, నిర్మాత అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకల ప్రారంభసభ, గణతంత్ర వేడుకలను నిర్వహించారు. డేవిడ్ రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అక్కినేని నాగేశ్వరరావు అభిమాన సంఘాల సహకారంతో 26 జిల్లాలో శత జయంతి వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మబలం, ఆత్మబంధువు అక్కినేని నాగేశ్వరారావు అని ఆయన పట్ల నటుడు బాలకృష్ణ చేస్తున్న వాఖ్యలు సరికాదని సీనియర్ నటులను గౌరవించుకోనే సంస్కారం అందిపుచ్చుకోవాలన్నారు. వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు, బోడి అంజనేయరాజు, శింగంశెట్టి పెద బ్రహ్మం, చీదెళ్ల నాగేశ్వరరావు, జి.నారాయణరావు పాల్గొన్నారు. నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు దేశభక్తి గీతాలను, అక్కినేని నటించిన చిత్రాల్లోని పాటలను ఆలపించారు.

ఒత్తిడిని జయించే ఆయుధం కార్టూన్లు



కార్టూనిస్ట్ గోపాలకృష్ణను సత్కరిస్తున్న రవి ప్రసాద్, బాచి రాము

విజయవాడ కల్చరల్: ఒత్తిడిని జయించే ఆయుధం కార్టూన్లు అని సీనియర్ న్యాయవాది రవిప్రసాద్ అన్నారు. హాస్యానందం మాసపత్రిక ఆధ్వర్యంలో బాలోత్సవ్ భవన్‌లో గురువారం యనమండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి, వెంకటలక్ష్మి స్మారక పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఒకే ఒక చిత్రం ద్వారా అనంతమమైన భావాన్ని చిత్రీకరించే ఆయుధం కార్టూన్ కళ అని చెప్పారు. ఉరుకుల పరుగుల జీవితంలోంచి నవ్వుల జీవితం వైపు నడిపించేవి కార్టూన్లుగా అభివర్ణించారు. నేటి ఆధునిక యుగంలో కార్టూన్ల ప్రాధాన్యత తగ్గుతోందన్నారు. ప్రముఖ కార్టూనిస్ట్ బాచి మాట్లాడుతూ యువతను కార్టూన్ల రంగంవైపు నడిపించడానికి పాఠశాలలోనూ, కళాశాలలోనూ వర్క్ షాప్‌లను నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్టూనిస్ట్‌లతో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. హాస్యానందం మాసపత్రిక సంపాదకుడు రాము మాట్లాడుతూ యువ కార్టూనిస్ట్‌లను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం ప్రముఖ కార్టూనిస్ట్ గోపాలకృష్ణను యనమండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి సార్మక పురస్కారంతో సత్కరించారు. కార్టూన్ పోటీ విజేతలకు తెలుగు సంస్కృత అకాడమీ సభ్యుడు డాక్టర్ కప్పగంతు రామకృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

• ఇంద్రకీలాద్రిపై శ్రీ పంచమి వేడుకలు





ఇంద్రకీలాద్రిపై శ్రీ పంచమి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. దేవస్థాన యాగశాలలో సరస్వతి హోమం నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌తో పాటు లక్ష్మీ గణపతి విగ్రహం వద్ద ఉత్సవ మూర్తిని సరస్వతీదేవిగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు అమ్మ వారిని దర్శించుకున్నారు. అర్చకులు చిన్నారులచే సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ